నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

జోగులాంబ గద్వాల

శుక్రవారం 24 నవంబర్ 2023
FRIDAY, NOVEMBER 24, 2023

JOGULAMBA GADWALA

పేజీలు : 12
PAGES



మక్తల్‌లో నిర్వహించిన రోడ్‌షోలో మాట్లాడుతున్న మంత్రి కేటీఆర్, చిత్రంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చిట్టెం రామ్మోహన్‌రెడ్డి, ఎంపీ మన్నె శ్రీనివాస్‌రెడ్డి

- ఇందిరమ్మ రాజ్యం వస్తే చీకటి బతుకులే..
- 'భూమాత'లో కాలం పెడితే బతుకులు ఆగమే..
- కాంగ్రెస్ కావాలా..? కరెంట్ కావాలా..? తేల్చుకోవాలి
- రూ.200 పింఛన్ ఇవ్వనోళ్లు.. రూ.4 వేలు ఇస్తారంటే నమ్ముదామా..?
- రేవంత్‌కు దమ్ముంటే కరెంట్ వైర్లు పట్టుకొని చూడాలి..
- ఐటీ, పురపాలక శాఖల మంత్రి కేటీఆర్
- మక్తల్ పట్టణంలో రోడ్‌షో

# కాంగ్రెస్‌కు ఓటేస్తే గడ్డుకాలమే..

సెంటర్ స్ప్రెడ్‌లో..

పొరపాటున కాంగ్రెస్‌కు ఓటేస్తే గడ్డు'కాలమే' వస్తుందని ఐటీ, పురపాలక శాఖల మంత్రి కల్వకుంట్ల తారకరామారావు తెలిపారు. ఇందిరమ్మ రాజ్యం వస్తే మనకు చీకటి బతుకులు తప్పా వేరేదారి ఉండదన్నారు. మక్తల్ నియోజకవర్గ కేంద్రంలో గురువారం బీఆర్ఎస్ అసెంబ్లీ అభ్యర్థి చిట్టెం రామ్మోహన్‌రెడ్డితో కలిసి మంత్రి కేటీఆర్ రోడ్‌షో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధరణి తీసేసి భూమాతలో కాలం విధానం పెడుతామంటున్నారని.. అలా చేస్తే రైతులు, కౌలుదారులకు కష్టాలే అని అన్నారు. కరెంట్ ఎక్కడ వస్తుంది.. నాకు ఎక్కడా కనిపిస్తలేదని రేవంత్‌రెడ్డి మాట్లాడుతున్నాడు.. ఆయనకు దమ్ముంటే కరెంటు వైర్లను ముట్టుకొని చూడాలని సవాల్ విసిరారు. కర్ణాటకలో అధికారమిచ్చిన ఆరు నెలలకే రైతుల నోట్లో మట్టి కొట్టి కరెంట్ ఇవ్వక చేతులు కట్టేశారని ధ్వజమెత్తారు. గ్యారెంటీలన్నీ అటకెక్కాయన్నారు. కర్ణాటక పరిస్థితి మనకు వద్దనుకుంటే కారు గుర్తుకు ఓటేయాలని కోరారు. రాష్ట్రంలో సంక్షేమ పథకం అందని గడప లేదన్నారు. ఈ సారి ఎన్నికల్లో తప్పకుండా బీఆర్ఎస్ సర్కారే వస్తుందని.. అధికారంలోకి వచ్చిన వెంటనే సీఎం కేసీఆర్ అనేక పథకాలకు శ్రీకారం చుడుతారన్నారు. అసైన్డ్, పట్టా భూములు ఉన్న వారికి సంపూర్ణ హక్కులు కల్పిస్తామని మంత్రి వివరించారు.

– మహబూబ్‌నగర్, నవంబర్ 23 (నమస్తే తెలంగాణ ప్రతినిధి)

మక్తల్‌లో నిర్వహించిన రోడ్‌షోకు వచ్చిన బీఆర్ఎస్ నేతలు, అభిమానులతో కిక్కిరిసిన అంబేద్కర్ చౌక్





- కరెంట్‌పై కాంగ్రెస్ పిచ్చి కూతలు
- 10 హెచ్‌పీ మోటర్లతో తడిసి మోపెడే..
- పెద్ద మోటర్లతో ఆర్థిక కష్టాలే అంటూ ఆందోళన
- ఎన్నికల్లో ఓటుతో బుద్ధి చెబుతామంటున్న ఉమ్మడి జిల్లా రైతులు

9

## మూడు గంటలైతే.. బతుకుడెట్లా..






వనపర్తి రిజిస్ట్రేషన్ చేస్తున్న అధికారులు (ఫైల్)

- పహాణీ, పటేళ్ల రాజ్యం మళ్లొస్తది..
- భూముల గొడవలవుతాయ్..
- పైరవీకారులు, లంచావతారులు పుట్టుకొస్తారు
- కాంగ్రెస్‌ను నమ్మేది లేదంటున్న రైతులు
- ధరణికి జేజేలు కొడుతున్న కర్షకలోకం

8

## ధరణి లేకుంటే దగాకోరులే..